W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

3-6-2025



08

## సీఎం చేతుల మీదుగా అవార్డు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పోలీస్ శాఖలోని (పి ఎం జి ) పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ మెడలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మీనుగు భాస్కరరావు మెడల్ను అందుకున్నారు.

## ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం



06

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఒకే సంవత్సరం రైతులకు నేరుగా 35 వేల కోట్లకు పైగా నిధులను అందించాం
- సామాన్యుడిలా కలిసిపోతూ పేదల సంక్షేమా నికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు
- భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో మంత్రి తుమ్మల



03

# సంక్షేమం లక్ష్యంగా ప్రజా పాలన

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- 9 వేల 326 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా
- ఖమ్మం జిల్లాలో నూతనంగా 5 వేల 298 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ
- అవతరణ దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం

ఖమ్మం, మహా

పేదల సంక్షేమం, ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన అందిస్తున్నామని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం ముఖ్య అతిథి అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో పోలీసు గౌరవవందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసి తన సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని, భారత దేశంలోనే, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ, పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరి పాలన లక్ష్యాలుగా తెలంగాణ రైజింగ్ -2047 విజన్ పాలసీ రూపొందించా మన్నారు.



04

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను, పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, ఆర్ జె సి కృష్ణ, కూరాకుల నాగభూషణం... జిల్లా ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మయూరి సెంటర్ లోని అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు ఘనంగా నివాళులు అర్పించారు.



# సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

**ఖమ్మం,మహా:** ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా ఉద్యోగులు కలిసి కట్టుగా పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, ప్రజలతో పాటు, ఉద్యోగులు, అన్ని వర్గాల వారి దశాబ్దాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్దించిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలైన భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీతో పాటు అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందాలని, ఇందుకై అధికారులు చిత్తశుద్ధి తో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన



**కూసుమంచి, జూన్ 2, మహా:** రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళ వారం పాలేరు నియోజక వర్గంలోని నేలకొండపల్లి మండలంలో పర్యటించనున్నారు. సాయంత్రం 4గంటలకు ముజ్జుగూడెంలో పశు వైద్యశాల ప్రారంభోత్సవం, సాయంత్రం 4.30గంటలకు నేలకొండపల్లిలో సీసీ రోడ్లకు శంఖుస్థాపన, సాయంత్రం 5గంటలకు భైరవునిపల్లిలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన, సాయంత్రం 5.30గంటలకు బోదులబండలో ఇందిరమ్మ ఇండ్లకు, సాయంత్రం 6గంటలకు చెన్నారంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## సండ్రకి ఘన స్వాగతం

**తల్లాడ, జూన్, 02( మహా):** తల్లాడ మండలం అన్నారు గూడెం మరియు గోపాల పేట గ్రామాలలో మాజీ సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య పర్యటించారు. ఈ సందర్భంగా విచ్చేసిన సండ్ర వెంకటవీరయ్య కి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా అన్నారు గూడెం, గోపాల పేట, గ్రామాలలో పలు శుభకార్యాలలో పాల్గొన్నాయి. అనంతరం పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరా మోహన్ రెడ్డి మరియు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు , యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



**కూసుమంచి, జూన్ 2, మహా:** కూసుమంచి మండలం రావిచెట్టుతండా కు చెందిన ఉపాధ్యాయుడు తేజావత్ శంకర్ రాంబాయి దంపతుల కుమారుడు తేజవాత్ మహేష్ కుమార్ ఎంగేజ్మెంట్ కార్యక్రమం ఖమ్మం పట్టణంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగింది. ఈ ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, బానోతు శ్రీనివాస్ నాయక్, బోడ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీలు మాదాసు ఉపేందర్ రావు, మోదుగు వీరభద్రం, మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొండ శ్రీనివాస్ రావు, డీలర్ తేజావత్ శ్రీనివాస్, బాలాజీ, కందునూరి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**ఖమ్మం సిటీ, మహా:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లాలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రగతిలో భాగంగా ఖమ్మం జిల్లాలో వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోనే విద్యుత్ సేవల పరంగా ఖమ్మం జిల్లా మొదటి స్థానంలో నిలిచేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ అకౌంట్స్ అధికారి జి. శ్రీధర్, రెవిన్యూ అధికారి కే. శ్రీధర్, అకౌంట్స్ అధికారి ఈ. మురళి, ఏడీఈ (కమర్షియల్) నాగమల్లేశ్వరరావు, ఇతర ఇంజనీర్, అకౌంట్స్ అధికారులు లక్ష్మీ ప్రియ, శ్రీధర్, రవికుమార్, నరేష్ కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించిన తల్లాడ మండల బీజేపీ నాయకులు



**తల్లాడ, జూన్, 2, (మహా):** తల్లాడ పట్టణం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తల్లాడ రింగు రోడ్డు సెంటర్ వాజ్పేయి గారి విగ్రహం దగ్గర జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించి మిఠాయిలు పంచిన తల్లాడ మండల బీజేపీ నాయకులు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చల్లా నాగులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు, తెలంగాణ అభివృద్ధి బీజేపీ తో మాత్రమే సాధ్యమవుతుంది అన్నారు,ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ నెంబర్ గాదె కృష్ణారావు బీజేపీ సీనియర్ నాయకులు ఆపతి రామారావు, ఉద్దగిరి రామారావు,మల్లిడు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి పెరికి కిరణ్, మండల నాయకులు కొత్త సత్యనారాయణ రెడ్డి, తల్లపురెడ్డి భాసివిరెడ్డి, సంగీతం సాయిచంద్,చౌడ నాగేశ్వరరావు, అశోక్, కటికి నరసింహారావు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
3-6-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పేదల సంక్షేమం లక్ష్యంగా ప్రజా పాలన

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- 9 వేల 326 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా
- ఖమ్మం జిల్లాలో నూతనంగా 5 వేల 298 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ
- ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు
- మా పాప - మా ఇంటి మణీ దీపం కార్య క్రమంపై జిల్లా కలెక్టర్ కు అభినందన
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గోన్న డిప్యూటీ సీఎం







**ఖమ్మం ,మహా:** పేదల సంక్షేమం, ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన అందిస్తున్నామని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. ఉదయం ముఖ్య అతిథి అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో పోలీసు గౌరవవందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసి తన సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని, భారత దేశంలోనే, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ, పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరి పాలన లక్ష్యాలుగా తెలంగాణ రైజింగ్ -2047 విజన్ పాలసీ రూపోందించా మన్నారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసిందని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసి, గ్రూప్ పరీక్షలు విజయ వంతంగా నిర్వహించామని, నిరుద్యోగ యువతకు భవిష్యత్తుపై ఆశలను కల్పిస్తూ ఏడాది కాలంలోనే 55 వేలకు పైగా ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసి నియామక పత్రాలను అందజేశామని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణహిత ఇంధనాన్ని అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను రూపొందించిందని, ఇందులో భాగంగా 2030 నాటికి 20 వేల మెగావాట్ల సామర్ధ్యం కలిగిన పునరుత్పాదక ఇంధన వనరుల ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందనీ, దీని ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 167 కోట్ల 89 లక్షల రూపాయలు ఆదా అయ్యాయని అన్నారు. నానాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదనీ, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 42 వేల 146 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సీడిపై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 26 కోట్ల 30 లక్షల రూపాయలు సబ్సీడీ సొమ్ము జమ చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తున్న దని, జిల్లాలో 130 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ చెల్లించి 2 లక్షల 43 వేల 647 కుటుంబాలు లబ్ది పొందినట్లు తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టిందని, ఖమ్మం జిల్లాలో 9 వేల 326 మంది లబ్దిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం నాలుగు దశలలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయలు జమ చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు..

## ఇందిరా మహిళా శక్తి

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా మార్ట్, క్యాంటీన్, 64 స్త్రీ టీ షాపులు ఏర్పాటు చేశామని, 379 లక్షల 43 వేల రూపాయలతో 613 క్యాటిల్ షెడ్లు, 57 లక్షల 13 వేల రూపాయలతో 28 పౌల్ట్రీ షెడ్లు పూర్తి చేశామని అన్నారు. మధిర నియోజకవర్గంలో మహిళల ఆర్థిక సాధికారతను పెంచేందుకు ఇందిరామహిళా డెయిరీ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. ఇందులో భాగంగా 21 వేల మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు రెండు పాడి గేదెలను ఇచ్చి, వారి నుండి పాలు సేకరించి, డెయిరీ ద్వారా ఆ పాలను విక్రయించడం జరుగు తుందని, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా వచ్చే లాభాలు కూడా సంఘ సభ్యులకు జమ చేస్తామని అన్నారు. రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఖమ్మం జిల్లాలో లక్షా 31 వేల 760 మంది రైతులకు సంబంధించి రెండు లక్షల రూపాయల వరకు మొత్తం 912 కోట్ల 10 లక్షల రూపాయల రుణ మాఫీ చేసామని అన్నారు. పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి ఖమ్మం జిల్లాలో 2 లక్షల 89 వేల 31 మంది రైతుల ఖాతాలో 259 కోట్ల 74 లక్షల రూపాయలను రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు.

## రైతులను ఆదుకున్నాం

అకాల వర్షాలకు పంట నష్టపోయిన 28 వేల 407 ఎకరాలకు పది వేల రూపాయల చొప్పున పరిహారం జమ చేయడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్ లో 32 వేల 102 మంది రైతుల వద్ద నుండి 21 లక్షల 66 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి, 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు



## ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

**కామేపల్లి జూన్ 2 - మహా:** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కార మార్గం దొరుకుతుందని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్ అన్నారు, ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సైకిల్ యాత్ర నిర్వహించారు మండల పరిధిలోని ముచ్చర్ల నుండి ఏన్కూర్ వెళ్లే ప్రధాన రహదారిపై యాత్ర బృందం సభ్యులు రోడ్డు పై రాస్తారోకో నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోడ్డు పూర్తిస్థాయి డ్యామేజ్ కావడం వల్ల ప్రయాణకులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు,అనేక మంది ప్రయాణికులు ఈ రోడ్డుపై కిందపడి కాళ్లు చేతులు కాయాల పాలైన సంఘటన చోటుచేసుకుందని అన్నారు,ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే ఆ రోడ్డు పనులు చేపట్టాలని లేనిపోక్షంలో జిల్లావ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ మైదాన గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య వీరభద్రం, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ చింతలరమేష్,తెలంగాణ అడవి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి డి కృష్ణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, బాధావత్ శ్రీనివాస్,నవీన్ గిరిధర్, కొటేరు నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి భూ భారతి రెవిన్యూ సదస్సులు



**దమ్మపేట,జూన్ 2 మహా :** మండల వ్యాప్తంగా నేటి నుండి నూతన భూభారతి రెవిన్యూ చట్టంపై అవగాహన ,ధరఖాస్తుల స్వీకరణ కొరకు నిర్దేశించిన తేదీల వారీగా గ్రామ పంచాయతీ లలో రెవిన్యూ సదస్సులు నిర్వహించబడునట్లు తహశీల్దార్ భగవాన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో జెండావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుండి అనగా మంగళవారం 3 వ తేది నుండి 20 వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీ ల పరిదిలోని రెవిన్యూ డివిజన్ లలో గ్రామ సభలు నిర్వహిస్తారని అన్నారు. పట్టాదారు పుస్తకాలు లేని వారు ,వివిద రకాల భూ సమస్యలు ఉన్న రైతులు ధరఖాస్తులను చేసుకోవాలని తెలిపారు. ధరఖాస్తు ఫారములు గ్రామ సభల వద్దనే అందిస్తారని , భూ యజమానులు తమ వద్ద ఉన్న భూముల ఆధారాల జిరాక్స్ కాపీలు జత చేసి అప్లై చేయాలని తెలిపారు. ఏఏ తేదీలలో ఏఏ పంచాయతీ లలో రెవిన్యూ సదస్సు లు నిర్వహిస్తారనే సమాచారాన్ని పంచాయతీ కార్యాలయాలవద్ద పరిశీలించుకోవచ్చునని తహశీల్దార్ తెలిపారు. కాబట్టి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అంకంపాలెం విద్యార్థులకు అరుదైన రివార్డులు

**దమ్మపేట ,జూన్ 2 మహా :** మండల పరిదిలోని అంకంపాలెం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్దినిలకు అరుదైన రివార్డులు దక్కాయి. తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం భద్రాచలం ఐటిడిఏ పివో రాహుల్ , ఇటీవల పలవతరగతి పరిక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన అంకంపాలెం గిరిజన విద్యా కుసుమాలకు నగదు ప్రోత్సాహక రివార్డులతో పాటుగా ధృవీకరణ పత్రాలను అందించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శారద ,డిడి మణెమ్మ ,ఎటిడివో చంద్రమోహన్ , పిఇటి నాగమణి , ఉపాధ్యాయులు తదితరులు అభినందనలు తెలిపారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**ఖమ్మం సిటీ, మహా:** జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను, పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, ఆర్ జె సి కృష్ణ, కూరాకుల నాగభూషణం... జిల్లా ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మయూరి సెంటర్ లోని అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ బి.ఆర్ .ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్ణాటి కృష్ణ, మాజీ ముదిగొండ మండలం ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు ఉప్పల వెంకటరమణ, వై వి ప్రసాద్, బిచ్చాల తిరుమలరావు, ముత్యాల వెంకటప్పారావు, లకావత్ గిరిబాబు, కార్పొరేటర్లు శీలంశెట్టి వీరభద్రం, మాటేటి నాగేశ్వరరావు, నాయకులు మహమ్మద్ రఫీ (రసూల్), బంక మల్లయ్య, చిత్తారు సింహాద్రి, మీగడ శ్రీనివాస్ యాదవ్, బలుసు మురళి కృష్ణ, సద్దాం షేక్, చీకటి రాంబాబు, మద్దెల విజయ్, అక్కినేపల్లి వెంకన్న, రవికుమార్, వెంకట నారాయణ, ఉద్యమకారులు ఆసిఫ్ అహ్మద్, బురాన్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపై యువత ఉద్యమించాలి



**కారేపల్లి, మహా:** దేశాభివృద్ధికి ప్రతిబంధ ?కమైన అవినీతిపై యువత ఉద్యమించాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావులు పిలుపునిచ్చారు. డ్రగ్స్, మద్యంకు యువత బానిసై తమ జీవితాలను విచ్చిన్నం చేసుకుంటున్న సమయంలో డీవైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువతనుపెడదారిన పట్టకుండా చేయటానికి చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తుంది. ఈ సైకిల్ యాత్ర సోమవారం కారేపల్లి మండలంలోనికి ప్రవేశించింది. సైకిల్ యాత్రకు ఎర్రబోడులో వివిధ ప్రజాసంఘాల నాయకులు ఘన స్వాగతం ఫలికారు. ఈసందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజంతో యువతకు న్యాయం జరుగుతుందన్నారు. యువత అమరికలు లేని సమాజాభివృద్ధి దృక్పధం కల్గి ఉండాలని ఆకాంక్షించారు. యువశక్తి డ్రగ్స్, మద్యం మహమ్మారి నిర్వీర్యం కాకుండదని డీవైఎఫ్ఐ చేపట్టిన చైతన్య సైకిల్ యాత్ర కు కారేపల్లి మండలంలో ఘన స్వాగతం లభించింది. ఎర్రబోడులో ప్రవేశించిన సైకిల్ యాత్రకు ప్రజాసంఘాలనాయకులు ఎదురేగి స్వాగతం ఫలికారు. ఎర్రబోడులో డీవైఎఫ్ఐ పతాకాన్ని ఎగరవేశారు. ఈసందర్భంగా జరిగిన సభలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దాల ప్రభాకర్, షేక్ బషిరుద్దిన్, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, శీలం వీరబాబు లు మాట్లాడుతూ పాలకులు యువతను పావులుగా వాడుకుటుంటున్నారని విమర్శించారు. అవినీతి మూలంగానే సమాజంలో డ్రగ్స్ వ్యాప్తి జరుగుతుందన్నారు. ఉద్యోగ ఉపాధి, పారిశ్రామిక రంగ అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ తీసువచ్చిన మేకిన్ ఇండియా విఫలమైందన్నారు. మేకిన్ ఇండియా అమలులో చిత్తశుద్ది లోపించటంతో అది విఫలమైందన్నారు. ప్రధాని మోడీ ఏడాదికి కోటి ఉద్యోగాల హామీఊసే ఎత్తటం లేదన్నారు. యువత సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ కొరవడిరదని ఆరోపించారు. రాష్ట్రంలో యువవికాసం పేరుతో హాడావిడి జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, పండగ కొండయ్య, కేసగాని ఉపేందర్, డీవైఎఫ్ఐ నాయకులు సత్తెనపల్లి నరేష్, గుమ్మ ముత్తారావు, బద్దు మధు, గడ్డం ఎర్రసాయి, రావులపాటి నాగరాజు, సుంకరి నరేష్, బాదావత్ శ్రీను, కరపట్టి సీతారాములు యనమనగండ్ల రవి, ఎండి ఇస్మాయిల్, కల్తీ రామచంద్రయ్య, పాయం వరలక్ష్మి పోతర్ల నాగేశ్వరరావు, భూక్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం, మహా:** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ముందు నుండి బిజెపి చిన్న రాష్ట్రాలకే మొగ్గు చూపుతుందని, అందులో భాగంగానే పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ప్రజల వాణిని వినిపించి రాష్ట్ర ఆవిర్భావానికి పునాది వేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఆవిర్భావానికి ఆజ్యం పోసింది బిజెపినేనని, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రజలను మభ్యపెడుతూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12ఏళ్లు పూర్తయినప్పటికీ ప్రజలకు అందాల్సిన ఫలాలను దక్కకుండా చేస్తూ గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్‌లు తీవ్రంగా మోసగిస్తున్నాయని విమర్శించారు. కేంద్రం నుండి వచ్చే అభివృద్ధి ఫలాలకు స్థానిక ప్రభుత్వాలు తమ ముద్ర వేసుకుంటూ పబ్బం గడుపుతున్నాయని, అంతకు మించి చేసే అభివృద్ధి ఏమీలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ పాలకులు ముందుకు సాగాలని, లేనిపక్షంలో బిజెపి రాష్ట్ర రథసారధి కిషన్‌రెడ్డి నేతృత్వంలో ఉద్యమాలకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గెంట్యాల విద్యాసాగర్, సన్నే ఉదయ్ ప్రతాప్, గోంగూర వెంకటేశ్వరరావు, మందడపు సుబ్బారావు, జ్వాలా నర్సింహారావు, అల్లిక అంజయ్య యాదవ్, రుద్ర ప్రదీప్, శ్యాంరాథోడ్, మందడపు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

### సుధాకర్‌రెడ్డి శుభాకాంక్షలు

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు బిజెపి జాతీయ నాయకులు, కర్నాటక, తమిళనాడు కో-ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావుకు ఫోన్ చేసి కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు తన అమూల్య సందేశాన్ని వినిపించారు.**



## ఉత్తమ పిఇటిగా నాగమణికి సత్కారం

**దమ్మపేట ,జూన్ 2 మహా :** మండల పరిదిలోని అంకంపాలెం ఆశ్రమ గిరిజన బాలికల ఉన్నత పాఠశాల లో పిఇటిగా విధులు నిర్వహిస్తూ , విద్యార్థుల ను క్రీడలలో ,విద్యా విభాగంలో అత్యున్నత స్థాయి కి చేర్చడంలో ప్రతిభను కనబరిచిన నాగమణి ని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం సత్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పట్వారిగూడెం లో వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా ఆదివాసి నియోజక వర్గంలో ఉత్తమ సేవలను కనబరచిన ఆదివాసి ఉద్యోగులను అభినందించారు. వారిలో మండల విద్యాశాఖాధికారి కీసరి లక్ష్మి కూడా ఉన్నారు.

## పేట తహశీల్దార్ ను సత్కరించిన యాదవ సంఘం నాయకులు

**దమ్మపేట ,జూన్ 2 మహా:** అశ్వారావుపేట తహశీల్దార్ రామకృష్ణ ను సోమ వారం తహశీల్దార్ కార్యాల యంలో దమ్మపేట మండల యాదవ సంఘం నాయకులు జోనె బోయిన శ్రీనివా సరావు ,మారెబోయిన హరిబాబు శాలువాతో సత్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వలేదని...
## పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం



**నేలకొండపల్లి, జూన్ 2 మహా:** ఇందిరమ్మ ఇళ్లు మంజూరు జాబితాలో తన పేరు లేదని...నిరుపేద అయినా నాకు ఇళ్లు మంజూరు చేయకపోవటంతో మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నం పాల్పడ్డాడు...స్థానికులు అడ్డుకోవటంతో ప్రమాదం తప్పింది...వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా లో ఇందిరమ్మ ఇళ్లు రాలేదని...గ్రామానికి చెందిన ధరావత్ కేశ్యా అనే యువకుడు సోమవారం పంచాయతీ కార్యాలయం వద్ద ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డాడు. తొలుత పురుగుల మందు తాగేందుకు హల్చల్ చేశాడు. సకాలంలో గ్రామస్తులు అడ్డుకోవటంతో విరమించారు. కొద్ది సేపటికి పెట్రోల్ తీసుకుని వచ్చి ఒంటి పై పోసుకుని నిప్పు అంటించుకునేందుకు ప్రయత్నించగా.. అక్కడే ఉన్న సహాచరులు అడ్డుకున్నారు. బలవంతంగా ఇంటికి తీసుకెళ్లారు. దీంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## ధాన్యం కొనుగోలు లో సిబ్బందీ పనితీరు బేష్

**నేలకొండపల్లి, జూన్ 2 మహా:** జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో సిబ్బంది రైతులకు మంచి సేవలు అందించినట్లు అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జీ బొడ్డు సంతోష్ ను ఉత్తమ సేవలకు గాను ఘనంగా సన్మానించారు. ప్రశంస పత్రం ను అందించారు. సోమవారం కొనుగోలు కేంద్రాల పై సమీక్ష అనంతరం పని తీరు కనపరిచిన. సిబ్బంది ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం లక్ష్యం నెరవేర్చేందుకు సెంటర్ ఇంచార్జీలు మంచి సేవలు అందించారని అన్నారు. ఇటు ప్రభుత్వం కు అటు రైతులకు రైతులకు మధ్య వారధి గా నిలిచి ఆదర్శంగా పని చేశారని పేర్కొన్నారు.

FOLLOW: @ANNTELUGU
3-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ann తెలుగు

# ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఒకే సంవత్సరం రైతులకు నేరుగా 35 వేల కోట్లకు పైగా నిధులను అందించాం
- సామాన్యుడిలా కలిసిపోతూ పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు
- భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో మంత్రి తుమ్మల



**ఖమ్మం,మహా:** గత పాలకులు రాష్ట్రంపై మోపిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం సాయంత్రం నగరంలోని స్థానిక శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం నందు నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వీడియో రూపంలో ప్రదర్శించారు. ఖమ్మం నియోజకవర్గం వార్షిక నివేదికను తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలీస్ కుటుంబంలో నుంచి వచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులు, మహిళలు, ప్రజల అవసరాల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ, సామాన్యుడిగా వెళ్లి ప్రజలలో కలిసి పోతున్నారని, ప్రభుత్వ పథకాలను ఏ రకంగా అమలు చేస్తే జిల్లా ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆలోచించి మానవతా కోణంతో నిర్ణయాలను జిల్లా కలెక్టర్ తీసుకుంటున్నారని, సంవత్సర కాలంలో ప్రజలలో కలెక్టర్ గా మంచి పేరు సంపాదించారని ప్రశంసించారు. ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలపై రూపొందించిన నివేదిక ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే ప్రజల ఆకాంక్షల మేరకు నూతన పథకాలను మహిళలు, రైతులు, యువకులు కేంద్రంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గత పాలకుల నుంచి వచ్చిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుదారులకు 10 వేల కోట్లతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఒక సంవత్సర కాలంలో రైతులకు 35 వేల కోట్ల పైగా నిధులు నేరుగా అందించామని అన్నారు. నార్లు వేసే కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అవుతాయని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, ఇతర ఎరువులు రైతులకు సబ్సిడీతో అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి కోసం రాష్ట్రంలో సంవత్సరానికి ప్రభుత్వం 40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వీటిని సక్రమంగా వినియోగించుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. నిరు పేదలకు ఇచ్చే నిధులు వృథా కావద్దని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తిచేసి రైతులకు నీరు అందిస్తామని, జాతీయ రహదారుల నిర్మాణం ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తామని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు వారి డివిజన్/వార్డు పరిధిలో ప్రభుత్వం ద్వారా ఎవరికి ఎటువంటి లబ్ది జరిగిందో వివరాలు సేకరించాలని అన్నారు. పేద ప్రజలు మనపై పెట్టుకున్న విశ్వాసం నెలకొల్పేలా మన పాలన సాగాలని మంత్రి తెలిపారు.

## మా పాప మా ఇంటి మణి దీపం

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మాయి పుడితే పండగ వాతావరణం ఉండాలనే లక్ష్యంతో మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో గత 12 వారాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా అధికారులు ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్ళి స్వీట్ బాక్స్ అందించి తల్లిదండ్రులను సన్మానించడం ద్వారా అమ్మాయి పుట్టడం ఒక అదృష్టం అనే భావన వ్యాప్తి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్, క్యాంటీన్ వంటి 4 వేలకు పైగా వ్యాపార యూనిట్ లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన పరికరాలు విక్రయించేందుకు ఖమ్మం మహిళా మార్ట్ ను ఇటీవలే మంత్రి ప్రారంభించారని కలెక్టర్ తెలిపారు.

# గేటుకారేపల్లిలో కూలిన ఇల్లు



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం గేటుకారేపల్లిలో సోమవారం పెంకుటిల్లు కూలింది. భూక్యాశాంతి గేటు కారేపల్లి ఆశ్రమ పాఠశాలలో కూక్ గా పని చేస్తుంది. ఆమె నివాసం ఉంటున్న పెంకుటిల్లు పాతపడిరది. ఆమెకు ఇద్దరు కుమారులు వారు వేరే నివాసం ఉంటున్నారు. ప్రభుత్వం నుండి డబల్‌బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇల్లు రాక పోవటంతో పాటు ఆర్ధిక స్థోమత లేక ఆ పాతబడిన ఇంట్లోనే నివాసం ఉంటుంది. ఈక్రమంలో సోమవారం ఇంట్లో లేని సమయంలో ఇల్లు ఒకసారే కూలిపోయింది.ఇంట్లో లేనిసమయంలో ఇల్లు కూలటం పెద్దప్రమాదం తప్పింది. తనకు పరిహారం ఇవ్వటంతో పాటు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని భూక్యా శాంతి వేడుకుంటుంది.

# కారేపల్లిలో ఘనంగా తెలంగాణ సంబురాలు



**కారేపల్లి, మహా:** తెలంగాణ అవిర్భావ సంబరాలు కారేపల్లి మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జీ.సురేందర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎస్.సంపత్‌కుమార్, ఎంఆర్‌సీలో ఎంఈవో జయరాజు, పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ బీ. సురేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బ్కెరు గోపి, సొసైటీ కార్యాలయంలో ఛైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు మువ్వన్నల జెండాను ఎగరవేశారు. కారేపల్లి సొసైటీ లో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కారేపల్లి సొసైటీ ద్వారా రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచటం తో పాటు ఇతర సేవలను అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీవో) ఏర్పాటు చేసి రైతులకు కావలసిన సేవలను అందుబాటులో ఉంచటం జరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు ధరావత్ మంగీలాల్, డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్ మర్సకట్ల రోశయ్య, కొత్తూరు రామారావు, దేగల ఉపేందర్, మధ్యాహ్నపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడలా రాష్ట్ర అవతరణ వేడుకలు

**దమ్మపేట ,జూన్ 2 మహా :** తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలను మండలంలోని పంచాయతీ లలో , ప్రభుత్వ కార్యాలయాలలో ,వసతి గృహాలలో వైభవంగా జరిపారు. ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలలు అంకంపాలెం ,పెద్దగొల్లగూడెంలలో ప్రధాన ఉపాధ్యాయులు ఘనంగా జరిపారు. పార్కలగండి ,చీపురుగూడెం బాలుర పాఠశాలల్లో జాన పద కార్యక్రమాలతో జరిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్వారిగూడెం లో జరిగిన వేడుకలలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గిరిజనులు వేసిన ఆదివాసి నృత్యాలలో జారే పాల్గొని ,వారితో కలిసి నృత్యం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంభరాల వెనుక ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాలు ఉన్నాయని తెలిపారు. ఎవరో ఒకరో ఇద్దరో ఉధ్యమిస్తే వచ్చిన తెలంగాణ కాదన్నారు. దాదాపుగా 65 ఏళ్ళ పోరాటాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు నాటి కాంగ్రెస్ ప్రధాని కి సోనియాగాంధీ సానుకూల స్పందనతో తెలంగాణ వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కన్ఫ్యూజన్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ కుర్నవల్లి

## పేరు కాంగ్రెస్ ది... పెత్తనం బిఆర్ఎస్ నాయకులది

**తల్లాడ, జులై, 02 (మహా):** సొంత రాజకీయ ఎజెండానో లేక 15 సంవత్సరాల పాటు మోసిన జెండా వేరైనా ప్రత్యర్థ పార్టీ నాయకుడు చూపించిన ప్రేమకు కృతజ్ఞతో ఏమో తెలియదు గానీ తలపండిన రాజకీయ మేధావులకు సైతం అంతుచిక్కని కన్ఫ్యూజన్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ ఆ గ్రామం.గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించడమే లక్ష్యంగా చుట్టుపక్కల గ్రామాలలో సైతం శతవిధాల ప్రయత్నించిన నాయకులు సైతం అండగా నిలబడతారు.ఇందిరమ్మ ఇండ్ల విషయంలోనూ రాష్ట్రం మొత్తం ఒక రూట్ అయితే ఆ గ్రామ నాయకులకు మాత్రం ప్రత్యర్థి పార్టీ నాయకుల మాటే వేదమంత్రం. కష్టకాలంలో కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తను సైతం అక్రమ కేసులలో ఇరికిస్తారేమోగాని ప్రతిపక్ష పార్టీ నాయకులు పై మాత్రం మాట కూడా పడనీయకుండా అండగా నిలవడం ఆ గ్రామ నాయకుల స్పెషల్.విచిత్రం ఏమిటో తెలియదు గానీ ఆ ఊరిలో బలమైన నాయకులంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్న ఒక్క పార్లమెంట్ ఎన్నికల్లో తప్ప ఏనాడూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మెజార్టీ రాలేదు.ఆ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రతిపక్ష పార్టీ నాయకుల పై ప్రేమ ఎంత అంటే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం లోను కష్టపడ్డ కార్యకర్తను సైతం పక్కనపెట్టి ప్రతిపక్ష నాయకుల్ని ప్రసన్నము చేసుకునే అంత అంటుంటారు కాంగ్రెస్ కార్యకర్తలు.ఆ గ్రామమే తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామం.విచిత్ర రాజకీయాలకు నిలయం కుర్నవల్లి గ్రామం.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ కుర్నవల్లి గ్రామంలో ఎన్నో సార్లు పర్యటనలు,ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం,కరోనా సమయంలో హెూమియో మందుల పంపిణీ లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించాడు.ప్రజలందరికీ ఉపయోగపడే ఇటువంటి సేవా కార్యక్రమాలకు సైతం రాజకీయ రంగు పులిమి ఎవరు పాల్గొనకుండా నియంతలా వ్యవహరించిన చరిత్ర ఆనాటి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ కొంతమంది నాయకులదని,ఒకవేళ ఎవరైనా ధైర్యం చేసి పాల్గొన్న ఏదో ఒక కారణంతో అక్రమ కేసులల్లో ఇరికించే ప్రయత్నం చేసినారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంటున్నారు.అన్ని రోజులు ఒకేలా ఉండవు అన్నట్లు ఎన్నికలు జరిగాయి ఊహించని విధంగా నియోజకవర్గంలో బయటపడి బహిరంగగా వెంట తిరగడానికి కూడా భయపడిన కొంతమంది కాంగ్రెస్ నాయకుల కృషి ఫలితమో ఏమో తెలియదు గానీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా "మట్టా రాగమయి దయానంద్ విజయం సాధించింది.కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు మంచి రోజులు వస్తాయని అందరూ ఆశపడ్డారు.నియోజకవర్గంలో నాయకత్వం కూడా పదే పదే కష్ట కాలంలో ధైర్యం చేసి బయటికి వచ్చిన కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి అని చెబుతున్న నాయకత్వపు మాటలను సైతం బేకాతరు చేస్తూ కుర్నవల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం తమ సొంత ఎజెండాను అమలు చేస్తున్నారని,ప్రభుత్వ పథకాలైనటువంటి ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం లాంటి పథకాలలోనూ ప్రతిపక్ష పార్టీ నాయకులతో చర్చించి ఆ పార్టీ కార్యకర్తలనే ఎంపిక చేస్తున్నారని కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు నిరాశకు లోనవుతున్నారు.ఇదంతా ఒక ఎత్తైతే గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం లో ప్రతిపక్ష పార్టీలో చక్రం తిప్పిన చైర్మన్ కు సరేనా సంఖ్యా బలం లేకపోయినా కాంగ్రెస్ పార్టీ నేతలే అండగా నిలబడుతున్నారని, చైర్మన్ 93 లక్షలు ఖర్చుపెట్టి నిర్మిస్తున్న ధాన్యం మిల్లు కుప్ప కూలిపోయిన,ఫోర్జరీ సంతకం చేసి సొంత బంధువుల సొమ్మును సైతం కాజేసాడు అని కేసు నమోదైన,కౌలు రైతు పంట పొలాన్ని నాశనం చేశాడని, దళితుడిని బెదిరిస్తున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న,సొసైటీ అనేక అవినీతి, అక్రమాలు జరిగాయని రైతులు ఫిర్యాదు చేసిన,చైర్మన్ పై పలు కేసులు నమోదైన సొంత పార్టీ నేతల కంటే కాంగ్రెస్ పార్టీ నేతలే వత్తాసు పలుకుతూ,అవసరమైతే సొంత పార్టీ నేతలను సైతం ఎదిరిస్తూ బి ఆర్ఎస్ నేతలను భుజాలపై మోయుటం చూస్తుంటే రాజకీయ మేధావులకు సైతం అర్థం కాక కుర్నవల్లి లో ఎవరు ఏ పార్టీ నాయకులో చెప్పడం కష్టంగా మారిందని చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీది అయినా పెత్తనం మొత్తం బిఆర్ఎస్ నాయకులదే అన్నట్లు గ్రామంలో రాజకీయం నడుస్తుంటే ఎందుకు కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నామా అన్నట్లు తమ పరిస్థితి తయారయిందని కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనా ఇప్పటినుంచైనా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అవలంబిస్తున్న విధానాలపై నియోజవర్గంలోని పార్టీ నాయకత్వం దృష్టిసారించి కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా పాలన

**తిరుమలాయపాలెం,మహా:** పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తిరుమలాయపాలెం మండలంలోని రఘునాథ పాలెం గ్రామంలో బీటీ, సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు, గోల్ తండా, దమ్మాయిగూడెం గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, గోపాలపురం, చింతపల్లి స్టేజి గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, కొక్కిరేణి గ్రామంలో జెడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలలో అదనపు తరగతి గదులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తేజవత్ శంభూ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ నియోజకవర్గ నాయకులు బోడ పూన్య నాయక్ మాట్లాడుతూ... నాలుగున్నర కోట్ల ప్రజల కలల సాధికార రోజు తొలి,మలి దశల్లో ఆత్మబలిదానం చేసుకొన్న అమరవీరుల ఆశ నెరవేరిన రోజు నీళ్ల,నిధులు,నియామకాలు అను నినాదం గెలిచినా రోజు తెలంగాణ కవులు,కళాకారుల ఆశ ఫలించిన రోజు,నా తెలంగాణ కోటి రత్నాల వీణ' అను పదాన్ని,నిరూపించడానికి సాధించుకున్న. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ రోజని తెలియజేస్తు రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలపటం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చిక్కా వెంకటేశ్వర్లు,ద్రావ్ సింగ్ మంగత్య నాయక్,సత్యం,మండల ప్రధాన కార్యదర్శి గూగులోత్ నాగేందర్ నాయక్, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు లక్పతి నాయక్, మండల నాయకులు భూక్య రాందాస్,వినోద్ కుమార్,వెంకటేశ్వర్లు,జమాల్ నవీన్,రాజు,అప్పారావు, బోడ గంగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కారేపల్లి ఎస్సై బ్కెరు గోపి బాధ్యతలు స్వీకరణ

**కారేపల్లి, మహా:** కారేపల్లి ఎస్సైగా బ్కెరు గోపి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు కారేపల్లిలో ఎస్సైగా పని చేసిన ఎన్.రాజారాం బదిలీ కావటంతో ఆయన స్థానంలో మహబూబాబాద్ సీసీఎస్ లో పనిచేస్తున్న బ్కెరు గోపిని నియమిస్తూ జోన్-4 భద్రాద్రి డీఐజీ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో బ్కెరు గోపి కారేపల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనను వివిధ పార్టీల నాయకులు కలిసి శాలవతో సన్మానించారు.



## రాష్ట్ర ఆవతరణ వేడుకలు

**నేలకొండపల్లి, జూన్ 2 మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో సోమవారం రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు... రాష్ట్ర ఆవతరణ ఆవశ్యకత ను వివరించారు. మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు కార్యాయలంలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పార్టీ నాయకులు శాఖమూరి రమేష్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీఓ, తహశీల్దార్ కార్యాలయాలలో జెండా ను ఎగురవేశారు. ఆయా పంచాయతీ కార్యాలయాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## కార్యకర్తల కోసం ప్రాణం ఇచ్చైనా కాపాడుకుంటా

**నేలకొండపల్లి, జూన్ 2 మహా:** బీఆర్ఎస్ కార్యకర్తల కోసం ప్రాణం ఇచ్చైనా కాపాడుకుంటానని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి అన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు లో సోమవారం జరిగిన సభలో ఆయన మాట్లాడారు...మా కార్యకర్తలను హింసిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మీరు ఒక దెబ్బ కొడితే... రెండు దెబ్బలు కొడతాం అన్నారు. నా దగ్గర డబ్బులు లేకపోయినా...నా చేతనైన సహాయం చేస్తానని అన్నారు. రాజకీయాల శాశ్వతం కాదని.. మన మంచితనమే శాశ్వతం అన్నారు. కాంగ్రెస్ వైపు 10 శాతం కూడ ప్రజలు లేరని అన్నారు. రానున్న ఎన్నికలలో విజయం మనదేనని అన్నారు. ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది . పెట్టారని అన్నారు. కనీసం 2 శాతం మంది తాను మంచి చేయలేదని -చెబితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. జడ్పీ వైస్ మాజీ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, షేక్ హుస్సేన్, కమదన ప్రవీణ్, యాతాకుల భాస్కర్, గోలుసు రవి, మాదాసు ఆదాం, దాసరి ఉదయ్, దేవరశెట్టి మురళీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



## సీఎం చేతుల మీదుగా అవార్డు

**టేకులపల్లి - మహా :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పోలీస్ శాఖలోని (పి ఎం జి ) పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ మెడలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మీనుగు భాస్కరరావు మెడల్ను అందుకున్నారు. మీనుగు భాస్కర్ రావు ఒక మారుమూల గ్రామంలో నివసించి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎంతో కష్టపడి పోలీస్ శాఖలో ఉద్యోగం పొంది ఆ ఉద్యోగంలో నీతి నిజాయితీలతో నిసులుకోవడం వలన అతని నిజాయితీని గుర్తించి పోలీస్ శాఖలోని అరుదైన పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. వచ్చిన అవార్డుకు స్వగ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**టేకులపల్లి - మహా :**టేలపల్లి మండలం సబ్ స్టేషన్ లో ఏ ఈ హాత్కర్ దేవా జెండా ఆవిష్కరణ చేశారు సందర్భంగా మాట్లాడుతూ... స్వరాష్ట్రం ఏర్పడి జూన్ 2 తో 11 సంవత్సరాలు ఏర్పడిన తరుణంలో జండా ఆవిష్కరణ ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రసాద్, జరుపుల రాజేందర్, శ్యాంబాబు, లక్ష్మీనారాయణ, అబ్దుల్ ముదబీర్, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## అనాసాగరంలో వెలుగు చూసిన మరో కొత్త శాసనం

**నేలకొండపల్లి, జూన్ 2 మహా:** నేలకొండపల్లి మండలంలోని అనాసాగరం లోబొడ్రాయి ఏరియా రావి చెట్టు సెంటర్లో కాకతీయ కాలపు శాసనం వెలుగుచూసింది. నాలుగు డుగుల పొడవు అడుగు మందంతో వున్న నాలుగుముఖాల నల్లరాతి బండపై ఒకవైపున 19 పంక్తుల, తెలుగులిపి, తెలుగుభాషలో వేయబడిన కొత్త శాసనాన్ని కొత్త తెలంగాణచరిత్రబృందం కో-కన్వీనర్ కట్టా శ్రీనివాస్ గుర్తించి చదివారు.శాసనం మీద శివలింగం దానికి అటుఇటు సూర్య, చంద్రుల చిహ్నాలున్నాయి ఇవి దానకర్తల దానఫలాన్ని, వారి యశస్సుని ఆచంద్రార్కం అంటే సూర్యచంద్రులు వున్నంతకాలం నిలబడాలని కోరికను వ్యక్తంచేస్తాయి. మధ్యలోని శివలింగం వారి శైవభక్తికి నిదర్శనం.శకయుగం 1143/4, వృషనామ సం. శ్రావణ శుద్ధ అష్టమి గురువారంనాడు అంటే క్రీ.శ.1221 జూలై 29వ తేదీన మహామండలీశుడు కాటెయ(రుద్రసేనాని కొడుకు) రాజ్యమేలుతున్నపుడు గోవిందమాంబ, దేవసెట్టి, కొమ్మోజు కట్టించిన రుద్రసముద్రం కింద రామనాథదేవరకు 1 మర్తురు అంటే దాదాపు ఎకరం న్నర, ఆదికేశవదేవరకు 1మర్తురు, కామేశ్వరుదేవరకు 1మర్తురు, ...... లక్ష్మికి 1మర్తురు భూదానం చేసినట్లు ఈ శాసనం తెలుపుతున్నది. ఈ శాసనంలో పేర్కొనబడ్డ కాటయ దిచ్చకుంట (1217)శాసనంలో పేర్కొనబడ్డవాడే.శాసనం అచ్చుపాఠం చదివి పరిష్కరించినవారు చరిత్రబృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ కొత్త తెలంగాణ చరిత్రబృంద సభ్యులు పసుమర్తి శ్రీనివాస్, తిరుమల్ లు అనాసాగరం లో ఈ శాసనాన్ని వెతకి వెలికితీయడంలోనూ అచ్చుతీసే ప్రక్రియలోనూ సహకరించారు. గ్రామపెద్దలు గ్రామస్తులు వందలాది ఏళ్ళనుంచి తమ గ్రామం ఉనికిలో వున్నదని తెలియడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ శాసనాన్ని వదిలేయకుండా అదే బొడ్రాయి దగ్గరలో జాగ్రత్తగా ప్రతిష్టించాలని కోరుతున్నారు.



# ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

### రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి

**ఖమ్మం, మహా:** జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధి కి ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. పులిగుండాల ఎకో టూరిజం కోసం సఫారీ వాహనాన్ని సోమవారం పెరేడ్ గ్రౌండ్ వద్ద రాష్ట్ర డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, పులిగుండాల వద్ద ఎకో టూరిజం అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా నూతన సఫారీ వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక వృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. పులిగుండాల వంటి ప్రాంతాలను ఎకో టూరిజం హబ్‌లుగా అభివృద్ధి చేయడం వల్ల, ప్రాకృతిక సంపదను పరిగణనలోకి తీసుకుంటూ, అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ సఫారీ వాహనాల ద్వారా సందర్శకులకు అరణ్యంలోని వన్యప్రాణులను సురక్షితంగా దగ్గర నుండి వీక్షించే అవకాశం కలుగుతుందని, ఇది పర్యాటక వృద్ధికి తోడ్పడటమే కాకుండా, స్థానికులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,పోలీస్ కమీషనర్ సునీల్ దత్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అటవీ శాఖ అధికారులుటాస్క్ ఫోర్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 2 (మహా):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజు ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం,రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని అన్నారు.



## సింగరేణి ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 2 (మహా):** కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు -2025 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఎస్ అండ్ పిసి సిబ్బంది, స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, ముఖ్య అతిథి సింగరేణి ఛైర్మ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాః జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని మరియు తెలంగాణా గీతాన్ని ఆలపించారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి , తెలంగాణ తల్లి విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ప్రకాశం స్టేడియం నుండి కొత్తగూడెం బస్ స్టాండ్ సెంటర్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించి సింగరేణి సిఎండి ఎన్.బలరాం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో అమరులైన తెలంగాణ వీరులకు నివాళులు అర్పించారు.